17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,11 ఫిబ్రవరి 2024

ప్రజల వద్దకు పాలన కోసమే సచివాలయాలు

– ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

కలిదిండి,మేజర్ న్యూస్ : గ్రామాలలో సచివాలయాలు ఏర్పాటు ద్వారా ప్రజల అవసరాలు తీర్చడానికి ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే దూలం.నాగేశ్వరరావు అన్నారు.శనివారం మండలంలోని గురవాయిపాలెం గ్రామంలో రూ 90 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రం రిబ్బన్ కట్ చేసి శిలాఫలము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాలపై శ్రద్ధ పెట్టి ప్రజల అవసరాలు తీర్చేందుకు గ్రామ సచివాలయ భావన నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్న సచివాలయాల ద్వారా తమ పనులు పరితగతిన పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గ రాణి, నాగలక్ష్మి, సర్పంచి బత్తిన. ఉమామహేశ్వరరావు, ఉప సర్పంచ్ నల్లూరి.నాగలక్ష్మి, ఏఎంసి చైర్మన్ కొల్లాటి. సత్యనారాయణ, నంబూరి. శ్రీదేవి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలు నెరవేర్చి
ప్రజలకు అండగా నిలిచాం

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని
- ఏఎస్ఆర్ స్టేడియంలో నాలుగో విడత ఆసరా సంబరాలు
- 3,619 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రూ.27.80 కోట్లు అందచేత
- ఏలూరులోనే నాలుగేళ్లలో రూ.110 కోట్ల 70 లక్షలు లబ్ధి

ఏలూరు కార్పొరేషన్,మేజర్న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా రుణమాఫీ చేసి లక్షలాది మహిళల జీవితాల్లో వెలుగులు నింపామని ఆళ్ల నాని పేర్కొన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో శనివారం ఏలూరు నియోజకవర్గ పరిధిలో 3619 స్వయం సహాయక సంఘాలలోని 33 వేల సభ్యులకు 27 కోట్ల 80 లక్షలద్వాక్రారుణమాఫీచెక్కునుఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలోద్వాక్రారుణాలను మాఫీ చేస్తానని చంద్రబాబు మహిళలను మోసం చేశాడని, అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలను సభలకు తీసుకు వెళ్ళి వారు చెప్పే ఉపన్యాసాలనువినడానికేపరిమితంచేశారని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశారన్నారు. ఒక ఏలూరులోనే 3,619 గ్రూపులలోని 33 వేల మంది సభ్యులకు 110 కోట్ల 70 లక్షలు రుణ మాఫీ చేసి, మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వైయస్సార్సీపిదే అన్నారు. ఏలూరు నియోజకవర్గాన్ని ఎప్పటికీ అన్నివిధాలా అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరో 500 కోట్లతో పలు అభివృద్ధిపనులు చేపట్టేందుకుచర్యలు చేపడుతున్నా మన్నారు.చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు రానున్న ఎన్నికల్లో ప్రజలనుమరోమారు మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని,వారి మాయ మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.మహిళల సుస్థిరాభివృద్ధి వైఎస్ఆర్సిపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

తొలుత సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, కార్పొరేటర్‌లు,పలువురు ప్రజా ప్రతినిధులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,మెప్మాపిడి ఇమ్మానియేలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

14 నుండి ఉమ్మడి గోదావరి జిల్లాల్లో
పవన్ కళ్యాణ్ పర్యటన
తొలిరోజు భీమవరంలో జనసేన పార్టీ కార్యక్రమాల సమీక్ష
టిడిపి నేతలతోనూ చర్చించే అవకాశం

ఏలూరు, సూర్య బ్యూరో : జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 14వ తేదీ నుండి ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలి రోజు ఆయన భీమవరంలో పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించి,జనసేన, తెలుగుదేశం, బిజెపితో పొత్తుల వ్యవహారంపై జనసేను టిడిపి ముఖ్య నాయకులకు వివరించనున్నారు.ముఖ్యంగావశ్చిమగోదావరి జిల్లాలోని జనసేన నేతలతో సమావేశమై రాబోయే ఎన్నికలకు దిశా నిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ మళ్లీ భీమవరం నుండి పోటీ చేస్తారా? లేదా అనే విషయంలో కూడా? స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికల పొత్తులపై పూర్తి క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. టిడిమి జనసేను బిజెపి పార్టీల ఎన్నికలపొత్తు, సీట్ల సర్దుబాటు, ఎన్నికల్లో పోటీ చేసేఅభ్యర్థులవిజయానికి చేయవలసిన వ్యూహ రచనలు,బూత్ఏజెంట్లుఏర్పాటు, ఎన్నికల నిర్వహణకు లోని అనేక అంశాలు పవన్ కళ్యాణ్ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, తాను, బిజెపి అగ్ర నేతలు పాల్గొనే సభలు తదితర అంశాలు కూడా చర్చకు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. కాగా భీమవరం పర్యటన అనంతరంఆయన రాజ మండ్రి వెళతారని సమాచారం.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్య కేంద్రాల్లో పర్యటించనున్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికతో సిద్ధం

– వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై శనివారం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న దృష్ట్యా, ఎన్నికల నిర్వహణకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి వివిధ అంశాలలో ప్రాథమిక శిక్షణను అందించడం జరిగిందని, ఈనెలాఖరులోగా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తామన్నారు. జిల్లాలోని 1191 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలోని ఐ.టి.డి.ఏ.పరిధిలోని మారుమూల గ్రామాలైన వేలేరుపాడు, గెడ్డపల్లి వంటి గ్రామాలకు వాహనాల ద్వారా పోలింగ్ సిబ్బంది,సామాగ్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐ.టి.డి.ఏ,ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్య తేజ,డి.ఆర్.ఓ పుష్పమణి,ఆర్డీఓ లు ఎన్ .ఎస్.కె. ఖాజావలి,అద్దయ్య, భవాని శంకరి, ప్రభృతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధం

– వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్ న్యూస్ :శనివారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు అధికారులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఆచంట మండలం లంక గ్రామాల్లో రెండు పోలింగు స్టేషన్లు ఉన్నాయని పోలింగు మెటీరియల్ తీసుకు వెళ్ళుటకు, మరలా తీసుకు వచ్చుటకు ప్రోటోకాల్ ప్రకారం బోట్లు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 1,461 పోలింగు కేంద్రాలలో మౌలిక సదుపాయాలతో అన్ని సిద్ధం చేశామని, ఒక టాయిలెట్ ఉన్నచోట, తాత్కాలికంగా రెండవ టాయిలెట్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు.ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్చి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, యం.అచ్యుత అంబరీష్, కె.చెన్నయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, డియల్డివో ఏవి అప్పారావు, ఇన్చార్జి జిల్లా పంచాయతీ శాఖ అధికారి యం.నాగలత, లీడ్ బ్యాంకు మేనేజరు నాగేంద్ర ప్రసాదు, ఎలక్టస్ తహాశీల్దారు సి హెచ్ దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహాశీల్దార్లు యం. సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంగా జగన్ కొనసాగితేనే సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగితేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం భీమడోలు మండలం ఆగడాలలంకలో వైయస్సార్ ఆసరా 4వ విడత చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు,ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ, ఏలూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ పాల్గొని ఆగడలాలంక, చెట్టున్నపాడు, లక్ష్మీపురం,కోరుకొల్లు,గుండుగోలను లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎంపీపీ కనుమాల రామయ్య, జడ్పీటీసి తుమ్మ గుంట భవానీ రంగా, రావిపాటి సత్యశ్రీనివాస్, పసుపులేటి సత్యనారాయణ,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు అధికారులు,పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

నాలుగవ విడత వైయస్సార్ ఆసరా

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం
ఎమ్మెల్యే డిఎన్ఆర్,ఎమ్మెల్సీ జయ మంగళ, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ హాజరు

కలిదిండి, మేజర్న్యూస్: కలిదిండి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో వైయస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. ప్రాంగణంలో జగనన్న ప్ల కార్డ్స్ పట్టుకొని మళ్లీ జగనన్నే మాకు కావాలి అంటూ సభా ప్రాంగణం దద్దరిలేలాగా నినాదాలు చేశారు. అనంతరం అక్క చెల్లెమ్మలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా శాసనసభ్యులుదూలం నాగేశ్వరావు, శాసనమండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ,ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించినారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ఎకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. జగనన్నకి మనమందరం అండగా నిలబడి ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ నాయకులు సయ్యపరాజు గుర్రాజు, ఎంపీపీచందన ఉమామహేశ్వర రావు, జడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఏఏంసి చైర్మన్లు కొల్లాటి సత్య నారాయణ, చేబోయిన వీర్రాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్‌మసీముక్కు మారుతి ప్రసన్న వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏసుబాబు, వెలుగు మిత్ర సిబ్బంది, పొదుపు సంఘ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి శూన్యం :ఎంఎల్ఎ రామరాజు

కాళ్ల ,మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యం అని శాసనసభ్యులు మంతెన రామరాజు విమర్శించారు.మండలంలోని సూర్యారావుపేట, కాళ్ళ, గ్రామాల్లో 'ఇంటింటికి టీడీపీ' బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు .ఇంటింటికీ వెళ్లి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని విషయాన్ని వివరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేటాయించిన నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో గ్రామాల అభివృద్ధికి ఆటకం కలిగిందని విమర్శించారు. ప్రభుత్వం విద్య, వైద్యం, మౌలిక వసతులు విస్మరించి రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు జివినాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ యలమంచిలిరామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి మంతెన నాగాంజనేయులు,మాజీ ఎంపిటిసి వేగశ్న రమేష్ రాజు,తదితరు పాల్లొన్నారు.

మూడోసారి మోడీ ప్రభుత్వం రావడం ఖాయం

'గారపాటి'ని గెలిపించుకుంటే అభివృద్ధి వేగవంతం

మండవల్లి,మేజర్ న్యూస్: మూడోసారి కేంద్రంలో మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని,బిజెపి నేత గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు ప్రచారం చేశారు. మండవల్లి మండలం చింతపాడు, లోకమూడి, భైరవపట్నం, పెరికేగుడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన జబర్దస్త్ బృందం మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. మొదట చింతపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా స్థానికులను అలరించారు.

సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్యలు సినీ పాటలను ఉర్రూతలూగించారు. చదువు విలువ తెలిసిన ఒక రైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను అందించడం, మహిళలు తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడే విధంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేసి చూపెడతారని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ గురించి, తపన చౌదరి గురించి పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, మండల అధ్యక్షులు ఎస్.ఏసుబాబు, సైదా ఆనంద్ బాబు, ఘంటసాల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

10 వేల మంది నిరుద్యోగులు హాజరు
2000 మందికి ఉద్యోగాలు
ఆరు నెలల్లో మరో జాబ్ మేళా: రామ్మోహన్ నాయుడు

నర్సాపురం,మేజర్ న్యూస్ : కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పదవ తరగతి నుండి బీటెక్ వరకు చదివిన నిరుద్యోగులకు ఇంటర్వ్యూలకు అవకాశం ఇవ్వటంతో నియోజకవర్గంలో పాటు ఇతర ప్రాంతాల నుండి కూడా హాజరయ్యారు దేశ విదేశాల్లో ప్రసిద్ధి చెందిన 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేశారు . 10 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా, అర్హత గల సుమారు 2 వేల మంది నిరుద్యోగులకు వివిధ బహుళజాతి కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

ఈ మెగా జాబ్ మేళా ను డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, పొత్తూరి రామాంజనేయరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం ఎంత పెరిగిందో అనేదానికి ఈ జాబ్ మేళా ఉదాహరణ అని అన్నారు. ఉద్యోగాలు రాని వారికి శిక్షణను ఇస్తామని, మరో ఆరు నెలల్లో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా కాశి విశాలాక్షి, సత్యదేవ్‌లు వ్యవహరించారు. కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ జయలక్ష్మి, రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర్ నాయుడు సమీక్షించారు. పట్టణంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా పనిచేశారు.

కె.బేతపూడిలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కే బేతపూడిలో శనివారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభోత్సవం చేశారు.రు20.8 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ను,రు 14 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం,రు 13 లక్షలతో నిర్మించిన డ్వాక్రా భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రతి వైసీపీ కార్యకర్త అభివృద్ధి ఎజెండాగా మన ప్రభుత్వం చేసిన పనులను ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ బెల్లపు రోజా రమణి, వైష్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, వైయస్సార్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు చిన్నమిల్లి చంద్రశేఖర్, కొలబత్తుల రవికుమార్ పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ గైనాలజి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఏలూరు విద్యా విభాగం, మేజర్ న్యూస్:అంతర్జాతీయ లయన్స్ సమాఖ్య లోని ఏలూరు సన్ రైజ్స్ లయన్స్ క్లబ్ , ఏలూరు స్మార్ట్ ప్రొఫెషనల్ లయన్స్ క్లబ్ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ్ నగర్లోని జి%శీ%గిల్ బెల్స్ పాఠశాల లో గైనాలజి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు .ఈ శిబిరంలో ఏలూరు జనని ఆసుపత్రి వైద్యులు ఎండి షాజియా సుల్తానా పాల్గొని సుమారు 150 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు ఇచ్చి మందులను పంపణీ చేశారు.తమ ఆధ్వర్యంలో ప్రతినెల ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరం లో లయన్స్ నాయకులు సురేష్ కుమార్, మల్లికార్జున రావు కృష్ణ మోహన్ , పాఠశాల సంచాలకులు సురేష్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉత్సాహం,ఉల్లాసం -వైసిపి ఇన్చార్జి గుడాల గోపి

పోడూరు, మేజర్ న్యూస్:మండలం జిన్నూరు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు పాలకొల్లు జోన్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, పాల్గొన్నారు

ఆటల పోటీలను ప్రారంభించారు, అధ్యక్షులు కె.వి. కృష్ణ వర్మ సెక్రెటరీ గొర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 30 స్కూల్స్ నుండి 1500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు గుడాల శ్రీహరి గోపాలరావు ని సన్మానించారు,ఈసందర్భంగా గుడాల శ్రీహరి గోపాలరావు విద్యార్థులతో మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్ రావడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థుల్లో ఇలాంటి స్పోర్ట్స్ మీట్ లు ఏర్పాటు చేయడం వల్ల వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో స్పోర్ట్స్ కూడా అంతే ముఖ్యమని అన్నారు.

ఈ స్పోర్ట్స్ మీట్ ని ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో పోడూరు మండలం కన్వీనర్ పితాని సత్యనారాయణ ఏఎంసి.వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు , సుర్వరాజు భూపతి రాజు, ఎం. జానకి రామ్ వి. సాయిబాబా ఎన్. పాపారావు ఆర్.వి.అప్పారావు ఎం. రామ్ ప్రసాద్ ,ఏ.సుబ్బారావు పి.వెంకట్ శ్రీరామ పద్మిని నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థ స్కూల్ 27వ వార్షికోత్సవ వేడుకలు

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్థాపించి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఐ. రాజకుమార్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి యొక్క జీవితాలలో స్థిరపడ్డారని తెలిపారు. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించాలనిఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, డాన్సులతో, పాటలతో, చిత్ర విచిత్ర వేషాధారణ లతో, చూపరులను అబురా పరిచారు.ముందుగా విద్యార్థినిలు వందేమాతరం గీతాలాపనతో ప్రారంభించారు. ఈకార్యక్ర మంలో ప్రిన్సిపాల్ జి.ఆనందరావు ,స్వామి,ప్రముఖులు, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులువిద్యార్థులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందన నర్సాపురంకి మార్పు

భీమవరం,మేజర్న్యూస్ :పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పాటు అయిన నాటినుండి ప్రతి సోమవారం జరిగే పోలీస్ స్పందన భీమవరం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసేవారు. అయితే జిల్లాకి కొత్తగా వచ్చిన ఎస్పి అజిత వేజెండ్ల ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా నరసాపురం స్టీమర్ రోడ్లో ఉన్న సిఐ కార్యాలయంలో వచ్చే సోమవారం పోలీస్ స్పందన నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు.ఈ మార్పును గమనించి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

అలంపురం గ్రామంలో పల్లెకు పోదాంలో బిజెపి నాయకులు

పెంటపాడు, మేజర్ న్యూస్: పెంటపాడు మండలం అల్లంపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ హాజరయ్యారు. 500 సంవత్సరాల హిందువుల కోరికను కలను నిజం చేసి రామ మందిర నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు నరిసే సోమేశ్వరరావు తనుబుద్ధి భోగేశ్వరరావు రాంబాబు సత్యనారాయణ శివరామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

ఆటపాటలతో చిన్నారులకు జ్ఞాపకశక్తి పెరుగుదల

పెదవేగి, మేజర్ న్యూస్: ఆటపాటలతో కూడిన బోధనతో చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పెదవేగి సెక్టారు అంగన్వాడీ సూపర్వైజర్ సీహెచ్. పార్వతి అన్నారు. అంగన్వాడీ విద్య– ఆట పాటల విద్య కార్యక్రమంలో భాగంగా శనివారం రంగుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. పచ్చని రంగు కలిగిన వివిధ రకాల వను బివులు, దుస్తులు, ఆకులు వంటివాటిని పిల్లలతో చెప్పించి, రంగుల ఆవశ్యకతను కార్యకర్తలు వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో ఆటపాటలతో కూడిన విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ చిన్నారులకు వస్తువులను చూపించి, పిల్లలతో పదే పదే చెప్పించడం ద్వారా పిల్లలు ఎప్పటికీ వాటిని గుర్తుంచుకుంటారన్నారు. ఈ విదంగా చేసే బోదనతో పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని, భవిష్యత్లో మంచి విద్యార్థిగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు ఉషారాణి, తులసి, సహాయ కురాలు మస్తాన్ బీ' పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : డాక్టర్ మానస

కొయ్యలగూడెం, మేజర్న్యూస్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డాక్టర్ మానస సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సతీమణి డాక్టర్ మానస శనివారం కొయ్యలగూడెం మండలం కనకాద్రిపురం గ్రామలోని గుడ్ హెల్త్ మిల్లెట్స్ ఫుడ్స్ పరిశీలించారు. కనకాద్రిపురం గ్రామంలో మద ర్ థెరెసా మహిళా స్వయం సహాయక సంఘం తయారు చేస్తున్న ఉత్పత్తులను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. విజయరాజు మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులు గురించి వివరించారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తుల మార్కెటింగ్ సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్ మానస అభిప్రాయ పడ్డారు.

సాటి మహిళగా తాను కూడా మహి ళలు తయారు చేసే ఉత్పత్తులకు తన వంతు సహకారం అందిస్తానీ ఆమె తెలిపారు. ఉత్పత్తులు తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆమె చెప్పారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు , స్త్రీ నిధి బ్యాంక్ డైరెక్టర్ తోట కృపామణి నలుగురు మహిళలతో చేస్తున్న వివిధ ఉత్పత్తులు గురించి వివరించారు.

ఎన్ఐఆర్‌డిలో శిక్షణ పొందిన రాజవరం సర్పంచ్ చిన తుక్కయ్య

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : హైదరాబాద్ రాజేంద్ర నగర్ లోని కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో స్మార్ట్ పంచాయతీ,ఈ గవర్నెన్స్ ,గ్రామీణాభివృద్ధి అంశాలపై జాతీయ స్థాయిలో 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న కొయ్యలగూడెం మండలం రాజవరం పంచాయితీ సర్పంచ్ యేలేటి చిన తుక్కయ్య చివరి రోజు సందర్భంగా ఎన్ఐఆర్‌డి కోర్స్ డైరెక్టర్ సత్య ప్రభ నుండి సర్టిఫికెట్ సర్పంచ్ అందుకున్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో 4 రాష్ట్రాలకు సంబధించిన (ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, సిక్కిం, రాజస్థాన్) రాష్టలకు చెందిన సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో 12వేల 605 కీలోల బియ్యం నిల్వపై కేసు

జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ : దేవులపల్లి గ్రామంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం నెం.0507014 గల నిత్యావసరాల సరుకు లను తనిఖీ చేయగా పిడిఎస్‌బియ్యం 12 వేల 605 కేజీలు తక్కువ వ్యత్యాసము ఉంది.రేషన్ షాపు డీలరు కొలుకులూరి ఝాన్సీ నామినీగా ఉన్న భర్త కొలుకులూరి బాలాజీ వారిపై ఎపిటిపిడిఎస్ – 2018, నిత్యావసరముల వస్తువుల చట్టం –1955 6ఎ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ముసునూరు,మేజర్న్యూస్ : అనుమానస్పందంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన ముసునూరు మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముసునూరు మండలం చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామానికి చెందిన పాలవెల్లి జగన్నాధరావు కుమార్డు పాలవెల్లి శ్రీనివాసరావు (47) ఇతను ఆటో నడుతూ జీవనం సాగిస్తూంటాడు.ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు కలరు.ఇతను భార్య ఊయ్యూరు మండలం పెద ఓగిరాల గ్రామానికి తమ పుట్టింటికి వెళ్లగా ,మరునాడు ఆదివారం ఉదయం తమ మామనీ భర్త శ్రీనివాసరావు తమ ఇంట్లో పడమర ప్రక్కన వున్న వంట గదలో చీరతో ఊరివేసుకుని వున్నాడని,ఫోన్ చేయగా,తమ పిల్లలతో పాటు తమ భందువులతో వచ్చి చూడగా,అప్పటికే చనిపోగా,తమ భార్య పాలవెల్లి వీరకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముసునూరు ఎస్ఐ పి.వాసు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్ధున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జుత్తిగలో టిడిపిలో పలువురు చేరిక

మాజీ మంత్రి పితాని సమక్షంలో వీరవల్లి సత్యనారాయణ నేతృత్వం
పెనుమంట్ర,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార హడావుడి ప్రారంభమైంది.గత కొన్ని రోజులుగా జనసేన బలపరిచిన అభ్యర్థిగా టిడిపి నుండి పితాని ఇంటింటికి ఎన్నికల ప్రచారం మమ్మురంగా చేస్తుండగా,వైకాపా అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే ఆసరా మహోత్సవాల పేరుతో మహిళలకు భోజనాలు తాయ లాలతో ప్రచారం వేడెక్కుతుంది. జుత్తిగ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం మేనిఫెస్టోను మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పరిచయం చేస్తుండగా టిడిపి నాయకుడు వీరవల్లి సత్యనారాయణ నేతృత్వంలో జుత్తిగ గ్రామంలో నుండి శెట్టిబలిజ సంఘం సభ్యులు,యువకులు,దళితవాడలోని యువకులు పెద్ద ఎత్తున పితాని సత్యనారాయణ సమక్షంలో చేరారు.

బీసీల పార్టీ టిడిపి – ఎమ్మెల్యే నిమ్మల

యలమంచిలి,మేజర్న్యూస్: మండలం కనకాయలంక గ్రామానికి చెందిన కొవ్వాడి నాగరాజు తోపాటు పలువురు నాయకులు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పాలకొల్లులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధితోపాటు మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ఎమ్మెల్యే నిమ్మల అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి గ్రామాభివృద్ధి జరగలేదని, టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్లు వారంతా తెలపడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

జగన్ రెడ్డి రాక్షస పాలనపై త్వరలో లోకేష్ శంఖారావం

–'బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ 'లో చింతమనేని వెల్లడి

పెదపాడు,మేజర్న్యూస్ : నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అతి త్వరలోనే శ్రీకారం చుడతున్నారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదపాడు మండలం ఏపూరులో శనివారం జరిగిన బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు. స్థానిక హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్లో ఉన్న వాణిజ్య సముదాయాల్లోని ప్రతి దుకాణానికి వెళ్లిన చింతమనేని, రాజధాని లేని మన రాష్ట్రంలో అభివృద్ధి కూడా లేక పోవడం వల్ల వ్యాపార రంగాలు అన్ని పూర్తిగా దెబ్బతిన్నాయని,జగన్ అవివేక పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని వ్యాపారస్తులకు వివరించారు. అనంతరం ఏపూరులో జరిగిన మండల పార్టీ సెక్రటరీ వీరంకి మురళి జన్మదిన వేడుకల్లో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లావేటి శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, క్లస్టర్ ఇన్చార్ గుత్తా అనిల్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, తాతా సత్యనారాయణ, పార్లమెంట్ సెక్రటరీ మోరు శ్రావణి, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, మాజీ జడ్పీటిసి గారపాటి రామసీత, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ యాదవ్,జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపికి సోషల్ మీడియా విభాగమే కీలకం

ప్రభుత్వ విప్ ముదునూరి

నర్సాపురం, మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీకి సోషల్ మీడియా విభాగమే కీలకమని సోషల్ మీడియా విభాగం మరింత ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. శనివారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో సోషల్ మీడియా ప్రతినిధుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం ద్వారా చేసే అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ప్రతిపక్షాలు చేసే లేనిపోని ఆరోపణలను తిప్పి కొట్టాలని భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి మంచి పరిపాలన మన రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ప్రసాదరాజు అన్నారు.

నరసాపురం నియోజకవర్గంలో గత పాలకులు ఎవరూ చేయనటువంటి అభివృద్ధిని చేశాం కులమత ప్రాంత వర్గ పార్టీ తారతమ్యం లేకుండా అన్ని వర్గాల వారికి అర్హతే కోలమానికంగా సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఏకైక ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఈ విషయాలన్నింటినీ ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా విభాగం పార్లమెంటరీ కోఆర్డి నేటర్ గమిడి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని కుల క్షత్రియ సంక్షేమమే టిడిపి ధ్యేయం

రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ ఠాగూర్

కలిదిండి,మేజర్న్యూస్: కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం లోని ఉప్పుటేరు వెంబడి ఉన్న అగ్నికుల క్షత్రియ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిదుంపలకోడు దిబ్బ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియులకు సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీదే అన్నారు. నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 217 వెంటనే రద్దుచేసి అగ్నికుల క్షత్రియ మత్స్యకారులను ఆదుకో వాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 50 సంవత్సరాలకే పింఛన్ అగ్నికుల క్షత్రియులకు సబ్సిడీ మీద వలలు పడవలు బొలెరోలు మోటార్ సైకిల్ అందించిందని అన్నారు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యను ప్రోత్సహించిందని,రాబోయే సార్వత్రికి ఎన్నికల్లో కైకలూరు నియోజక వర్గంలోని అగ్నికుల క్షత్రియులంతా ఏకధాటిపై వచ్చి తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, నరసాపురం మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ కౌన్సిలర్ తిరుమల శశిదేవి, ఏలూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ సొర అరవింద్, తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘాన్ని బాబురావు, మోకా వెంకటేశ్వరరావు, సంఘాన్ని పెద్దిరాజు, కొల్లాటి మారాజు, వాతాడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారు : మేఘలాదేవి

కొయ్యలగూడెం,మేజర్న్యూస్ :ఆశ వర్కర్లతో చెలగాటం అడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించడానికి హక్కు లేదని, రానున్న రోజుల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్ది దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిడిపి పార్టీ ఎపి మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. కొయ్యలగూడెంలోని ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ అంగన్వాడీ వర్కర్లతోనూ ఆశ వర్కర్లతో పారిశు ద్ధ్య కార్మికులతో ఆటలాడుకుంటుందని వారి జీవనం కుంటిపడేలాగా చేస్తూవారికి సమాన పనికి సమానం వేతనం అందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం తక్షణమే దిగిపోవాలన్నారు. ఇటువంటి రాక్షస పాలన నడిపిస్తున్న జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాన్ని దశ దిశ మార్చుకోవాల్సిందిగా ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అమరావతి ఏకైక రాజధానిగా ఉంటుందని ఆమె రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రమా, బి.దేవి, ఝాన్సీ,జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో కదిలిన కమల దళం

కుక్కునూరు మేజర్‌న్యూస్ : బీజేపీ ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా తీసుకున్న పల్లెకు పోదాం కార్యక్రమంలో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది.కుక్కునూరు మండలంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి(తపన)కుక్కునూరు మండలంలోని సీతారమనగరం నుంచి కుక్కునూరు మండలం లో వివిధ గ్రామాలలో పర్యటించారు.మండలంలోని పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు.గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.పల్లెకు పోదాం లో భాగంగా దాచారం పంచాయతీ లోని బెస్తగూడెం గ్రామంలో పొక్కుల నాగేశ్వరరావు ఇంట్లో పల్లె నిద్ర ఉంటుందని మండల అధ్యక్షులు తూము వెంకన్న తెలిపారు.ఈయన వెంట పల్లె నిద్ర ఇంచార్జి మొడియం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వెలకం బాలక్రిష్ణ, మైసాక్షి రాము,ఉపాధ్యక్షులు కృష్ణార్జునరావు,చేరువుకట్ల సతీష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా వెంకట నరసయ్య,బీసీ జిల్లా నాయకులు వీరచారి,తాండ్ర రాంబాబు,రాములు,శేషు, గంటా పుల్లారావు,కేసుపాక శ్రీను,బండ్ల సత్యనారాయణ, కారుమంచి సుబ్బారావు, కోమళ్ల బిక్ష్మాచారి,తపన ఫౌండేషన్ ఇంచార్జి గంగాదరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల ఫిర్యాదు

పాలకొల్లు, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్ నందు పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు పట్టణ సీఐ మంగాదేవికి ఫిర్యాదు చేశారు, వివరాల్లోకి వెళితే రైల్వే స్టేషన్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా చెరువు పూడిక పనులు చేస్తున్నారని సాక్షి పత్రికలో కథనం విలేకరి రాశారు, సదరు చెరువు యజమాని చరవాణి ద్వారా విలేకరిని బెదిరించి నానా దుర్భాషలు ఆడి చంపుతానని బెదిరించడంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెన్నకోట వెంకటరమణ, కార్యదర్శి ఎంఎన్వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు సమక్షంలో ఫిర్యాదును అందజేశారు

వైసిపి పాలనలో చేసింది కొంత - ప్రచారం కొండంత

ఏలూరు,మేజర్‌న్యూస్ : వైసిపి పాలనలో చేసింది కొంత అయితే ప్రచారం కొండంతగా ఆ పార్టీ నేతలు ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందని పలువురు టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో శనివారం ఏలూరు లునాని నగర్‌లో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులపై టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం,ఎఎంసీ మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, కార్పొరేషన్ మాజీ విప్ గూడవల్లి వాసు, టిడిపి ఏలూరు నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వైసిపి నాయకులపై విమర్శలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు అడుగుకో గుంతతో అతుకుల బొంతలా మారాయని ఆరోపించారు. కూటికి గతిలేని వారికి 33వేల ఇళ్ళ స్థలాల పట్టాలు అందజేశామని వైసిపి నాయకుడు ఒకరు చెప్పరు. వారి అహంకార పూరిత దోరణిని తేటతెల్లం చేస్తుందని పేర్కొన్నారు. ఈ విషయమై ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఇళ్ళ లబ్దిదారులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి హయాంలో ఏలూరు నగరంలో చాటపర్రు, ఆదివారపుపేట, శనివారపుపేట రోడ్లను ఏ విధంగా అభివృద్ధి చేశారో ఇప్పటికీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోందని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అని వారు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణా సురేష్ 47 వ డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గ భవాని శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ లంకలపల్లి మాణిక్యాలరావు,మాజీ కార్పొరేటర్ బొరోతు బాలాజీ, మాజీ కార్పొరేటర్ కరణం గణేష్, టిడిపి నాయకులు నెరుసు గంగరాజు,ఆర్నేపల్లి తిరుపతిరావు,పిఎన్ఆర్ నాగేశ్వర రావు,అమరావతి అశోక్,పైడి వెంకట రావు,చోడే బాలు, మాకాల రమేష్,చిన్ని అర్జున్,చేకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

11న సుఖీభవ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

పాలకొల్లు, మేజర్ న్యూస్:సుఖీభవ హస్పటల్ 18 వ సంవత్సరంలోకి లోకి అడుగుపెడుతున్న సందర్భంలో యశోద మల్టీస్పెషాలిటి వెద్యులచే ఈనెల 11వ తేదీన హస్పటల్ ప్రాంగణములో ఉదయం 9 గంటల నుండి మధ్యాహనం 2 గంటల వరకు 'ఉచిత వైద్య శిభిరం ప్రారంభించబడునని తెలిపారు . ఈ శిభిరం నందు గుండె, జీర్ణశయం, కిడి. 'ఊపిరి ఆత్తులు, కీళ్ళ వ్యాదులు జనరల్ సర్జీరీ వైద్యులచే ఉచిత చికిత్స, అవసరమైన వారికి డాక్టర్ సలహమేరకు రక్త పరీక్షలు , ఈ సి జి 20 ఎకో ఉచితంగాం నిర్వహిస్తామని సుఖీభవ హస్పిటల్ అధినేత డా. చెరుకూరి సురేష్ బాబుతెలియజేసారు,ఈ సందర్భంగా పాలకొల్లు తదితర (ప్రాంత వాసులకు ప్రతి నిత్యం అందుబాటులో "ఉండేటట్లు లాప్రోస్కోపి గైనకాలజి ప్రారంభిస్తునట్లు ఒక ప్రకటనలో తెలియజేసారు . ఈ అవకాంశాన్ని పాలకొల్లు , పరిసర ప్రాంత వాసులు వినియోగించుకోవలసిందిగా కోరారు.
ఈ శిభిరము ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన సెల్ చిన్న : 9996156999,8333822345, 9951245555కొమ్ముల . మురళకృష్ణ : 93969 55555

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ : ఇటీవల కామవరపుకోట బస్టాండ్లో బిక్షాటన చేస్తూ మృతి చెందిన అనాధ మృతదేహానికి జంగారెడ్డిగూడెం స్మశానవాటికలో శనివారం తడికలపూడి పోలీసులు రామ్ కుమార్, నాగార్జున సారధ్యంలో అంత్యక్రియలు నిర్వహించారు ఈ అంత్యక్రియల కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు, సీతామహాలక్ష్మి వృద్ధాశ్రమం నిర్వాహకులు జయవరపు శేఖర్ అనాధ మృతదేహాన్ని (దహనం) మట్టి చేశారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి బిక్షాటన చేస్తూ కామవరపుకోట వచ్చి మృతి చెందిన అభాగ్యునికి పోస్టుమార్టం అనంతరం తమ కుటుంబ సభ్యుల వలె అంత్యక్రియలు బాధ్యతాయుతంగా నిర్వహించిన మధు, శేఖర్ లను తడికలపూడి ఎస్సై జయబాబు అభినందించారు.

వ్యాపారానికి నమ్మకమే పెట్టుబడి

హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది రాజబాబు

యలమంచిలి, మేజర్‌న్యూస్: వ్యాపారానికి ప్రజల నమ్మకమే పెట్టుబ డిగా ఉంటుందని, వస్తువు లలో నాణ్యత లోపించకుండా ఉంటే మరింత అభివృద్ధి సాధించవచ్చు అని రాష్ట్ర గ్రామ సచివాలయాలు, వాలంటరీలు శాఖ ప్రభుత్వ న్యాయవాది గోడా రాజబాబు అన్నారు. శనివారం మండలంలోని కొంతేరు గ్రామం ఆకుల వాని గురువులో నూతనంగా ఏర్పాటు చేసిన రోషినిమెడికల్, జనరల్ స్టోర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ చిన్న చిన్న వ్యాపారాల దగ్గర నుండే ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లవచ్చునని, ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడు మరింత ఉన్నత స్థితికి చేరవచ్చు అన్నారు. సరసమైన ధరలు, నాణ్యత పాటించి ఉన్నత స్థితికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ ఎం అశోక్ కుమార్, పీతల ఆనంద్, వర్ధనపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావంతోనే గోదావరి గట్టుకు కోత

–గోదావరి డెల్టా సెక్షన్ చీఫ్ ఇంజినీర్ ఆర్ సతీష్ కుమార్
నరసాపురం,మేజర్‌న్యూస్ : గతంలో వచ్చిన వరద ప్రభావంతోనే గోదావరి గట్టు కోతకు గురైందని గోదావరి డెల్టా సెక్షన్ చీఫ్ ఇంజనీర్ ఆర్ సతీష్ కుమార్ అన్నారు. నరసాపురం పట్టణంలో నిర్మాణంలో ఉండగా జారి పడిన ఏటిగట్టు పనులును, చీఫ్ ఇంజనీర్లుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన వరద ప్రభావంతో ఈప్రాంతంలో గోదావరి గట్టు కోతకు గురైందన్నారు.ఆ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.56 లక్షలు కేటాయించగా మరమ్మతులు పూర్తి చేశామన్నారు.శాశ్వత పరిష్కారంగా గట్టు పటిష్ఠ పనులు చేసేందుకు రూ.26.38 కోట్లతో గోదావరి ఏటిగట్టు పనులు చేపట్టమన్నారు. నరసాపురం ప్రాంతంలో 2012 డిజైన్ ప్రకారం నిర్మాణం చేస్తున్నామన్నారు.గట్టు జారిపోతున్న ప్రాంతంలో పటిష్టానికి నిపుణుల సలహాలు తీసుకొంటామన్నారు. ఏటిగట్టు దిగబడిన ప్రాంతం ప్రమాదకర మని 2020లో ఐఎస్ఎన్ రాజు కమిటీ ప్రభుత్వానికి నివేదించిందని తెలిపారు. మరింతగా అధ్యయనం చేసిన తరువాత పూర్తి నివేదిక సమర్పిస్తామన్నారు. దాని ఆధారంగా పనులు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం.గిరిధర్ రెడ్డి, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ యాదవ్.క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ ఎన్ పుల్లారావు, ఎస్ ఈ శ్రీనివాసరావు,డీఈ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన దూద్ భాషాకి అభినందనలు

సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్నేడిబాబ్జి



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆలిండియా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించినందుకు దూద్ భాషా ను సన్మానించారు . ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్నేడి బాబ్జి శాలువ కప్పి, పూలమాలలు వేసి అభినందించారు. బాబ్జి మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎటువంటి సహకారాలు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ ముందుండి తోడుగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పజ్జురి రామారావు. నెక్కింటి అప్పారావు. మొగమడ్ల శ్రీనివాస్, పాలూరి శ్రీనివాస్, గవ్వ భాస్కర్‌వాసాశ్రీనివాస్‌దంగేటి ప్రసాద్, తూర్పు కృష్ణ, చింతకాయల సత్యనారాయణ అడ్డాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జనసేన ప్రభుత్వాన్ని గద్దెనెక్కించేందుకు ప్రజల సిద్ధం

పెనుమంట్ర, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అరాచక పాలన చరమగీతం పాడేందుకు టిడిపి జనసేన ప్రభుత్వాన్ని గద్దెనెక్కించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు, పెనుమంట్ర మండలం కొయ్యేటి పాడు సత్యవరంలో శనివారం సాయంత్రం ప్రజల వద్దకు పీతాని ఎన్నికల పాదయాత్రను నిర్వహించారు అడుగడుగునా మహిళలు యువకులు పితాని సత్యనారాయణకు నీరాజనాల పలికారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన అంతమొందించాలని నారా లోకేష్ శంఖారావాన్ని పూరిచనున్నారని ప్రజలందరూ బ్రహ్మ రథం పట్టాలని పితాని పిలుపునిచ్చారు, జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నియోజవర్గంలో అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం జనసేన ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు అభివృద్ధికి బాటలు వేసేందుకు పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కుల వృత్తులకు ఆదరణ పనిముట్లు అందించేవారుమని నేడు కులవృత్తులను విస్మరించారని అన్నారు. రాష్ట్రంలోని ఇసుక మద్యం మైనింగ్ మాఫియా కనుసన్నల్లో జగన్ రెడ్డి పాలన సాగుతుందని ప్రజలు రానున్న ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని మహిళలు యువకులు రైతులు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో డబ్బులు ఎర జూపి గెలిచిన తర్వాత మొఖం చాటేసే వారికి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు మండల పార్టీ అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, గూడూరి మురళి జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తిక్, మండల మహిళా అధ్యక్షురాలు కర్రీ పద్మావతి, జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ముంతాజ్ బేగం ఆలీ ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సత్తి సాయి ఆదినారాయణ రెడ్డి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు నరాలశేట్టి వెంకటేశ్వరరావు మండల తెలుగు యువత అధ్యక్షులు టి దుర్గారెడ్డి గ్రామ టిడిపి అధ్యక్షులు కర్రీ ఈశ్వర వెంకటరెడ్డి కేత మీరయ్య సొసైటీ అధ్యక్షులు సత్తి బావిరెడ్డి దొంగ శ్రీనివాస్ జనసేన నాయకులు యార్ల ఫణి కుమార్, అజయ్ సత్యవరం టిడిపి అధ్యక్షులు దొంగ సూర్య ప్రసాద్ మాజీ సొసైటీ అధ్యక్షులు మైగాపుల రాము, గుల్లపల్లి శ్రీనువాసు మాజీ సర్పంచ్ పుట్ల శ్రీనివాస్,పాల్గొన్నారు.

చిన వెంకన్న ఆలయంలో గుండె పోటుతో వ్యక్తి మృతి

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం ఆకివీడు గ్రామానికి చెందిన కావిట రాంబాబు (40) తమ కుటుంబ సభ్యులతో స్వామివారి మొక్కుబడి నిమిత్తం వచ్చారు. తలనీలాలు సమర్పించుకుని దర్శనార్థం అలిమేటి కళ్యాణ మండపము వద్దకు వచ్చేసరికి ఆకస్మాత్తుగా రాంబాబు కుప్పకూలాడు వెంటనే కుటుంబ సభ్యులు దేవస్థానం సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గమధ్యలో మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారు.

కొమ్మర గ్రామం లో విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ : మండలంలోని కొమ్మర గ్రామంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు విద్యుత్ షాక్ గురై ఒక వ్యక్తి మృతి చెందాడు.సదరు విద్యుత్ మరమతుల నిమిత్తం స్తంభం ఎక్కినట్లు తనతో పాటు పనిచేసే కార్మికులు గ్రామస్తులు తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుంచి విద్యుత్ పనుల నిమిత్తం వచ్చినట్లుగా తోటి కార్మికులు తెలిపారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని పలువురు తెలిపారు.

నేడు లిటిల్ బర్డ్స్ విద్యాసంస్థల 35వ వార్షికోత్సవం వేడుకలు

ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్:దిగ్విజయంగా 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏలూరు శాసనసభ్యులు ఆళ్లనాని పాల్గొనున్నారు. విద్యార్థుల చే సాంస్కృత నృత్యాలు ప్రదర్శింపబడుతాయి.అని 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం నిరసన

వేలేరుపాడు, మేజర్ న్యూస్ :పోల వరం ప్రాజెక్టు నిర్వాసితులు ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీజిఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేసి నిర్వాసితుల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ప్యాకేజీలు ఇవ్వకపోగా ,అన్ని వసతులతో కూడిన పునరావాసం కల్పించక ఏళ్ల తరబడి కాలయాపన చేస్తున్నారని వాపోయారు. పోలవరం ముంపు పేరుతో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో నిర్వాసితులు సరైన పనులు దొరక్క ఆకలితో అలమటించే పరిస్థితి ఏర్పడిందన్నారు.మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకొని పూర్తి ప్యాకేజీ అందజేసి పునరావాస ప్రాంతాలకు తరలించాలని , ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షలు అందజేయాలని డిమాండ్ చేశారు.గతంలో లక్ష 15 వేలకే భూములు ఇచ్చిన రైతులకు ప్రతి ఎకరానికి ఐదు లక్షల రూపాయలు చెల్లించి మిగులు భూములను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాలను 41.15 కాంటూర్ పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, నాయకులు పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు, యర్రా మధు, కురిమెళ్ళ వెంకటేశ్వరరావు, మడకం సునిత, పిట్టా సాయమ్మ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్యలుంటే తెలియజేయండి

విద్యుత్ శాఖ ఏడి సుబ్బారావు

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:రానున్న వేసవిలో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా వస్తాయని ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏడి సుబ్బారావు అన్నారు. శనివారం జీలుగుమిల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సబ్ డివిజన్ పరిధిలోని రైతులు, గ్రామస్తులకు విద్యుత్తు సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో రైతులు గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సేకరించి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లోను వ్యవసాయ బోరుల వద్ద పలు రకాల విద్యుత్ సమస్యలు తలెత్తుతాయని సమస్య వచ్చినప్పుడు అందుబాటులో ఉండే లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్లకు తెలియజేయాలని అన్నారు. అట్ల తెలిపిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న వేసవికాలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉంటాయని సమస్యలు ఎలా వస్తాయి అనేదాన్ని వారికి వివరించారు. విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకుంటే సమస్య తలెత్తే అవకాశం ఉండదని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో జేఈ.జీ. హరిబాబు, లైన్ ఇన్స్పెక్టర్ ఇరపాకన్నబాబు,లైన్‌మెన్‌లు వెంకట రత్నం, కేసత్తిరాజు, విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అవకతవకలు ఏర్పడితే సహించేది లేదు

భీమడోలు , మేజర్ న్యూస్: ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వడ్లపట్ల బూత్ అధికారిని ఎన్నికల విధుల నుంచి తొలగించినట్లు భీమడోలు తహసిల్దార్ జి. వరహాలయ్య తెలిపారు. ఓటర్ల జాబితా తయారీలో అవకతవకలు ఏర్పడినట్లు ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై విచారణ జరిపి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన భూత్ అధికారిని తొలగించినట్లు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు డిప్యూటీ తహసిల్దార్ షుద్దీన్ పాల్గొన్నారు.

పీ.వీ,చరణ్ సింగ్,స్వామి నాథన్‌లకు భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం

ఏలూరు,మేజర్‌న్యూస్ : మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ లకు భారతరత్న ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని రక్షించుటకు, ప్రజల నుండి ఆకలి రక్కసిని అంతమొందించేందుకు నిరంతరం విశేష కృషి చేసి, శ్రమించిన హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ అని కొనియాడారు. వ్యవసాయ పరిశోధనలపై అనేక గ్రంథాలను రచించారని తన పరిశోధనల ద్వారా అధిక దిగుబడులను ఇచ్చే గోధుమ, వరి వంగడాలను ప్రవేశపెట్టి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించేందుకు దోహదపడ్డారన్నారు.ఇప్పటికీ భారతదేశ రైతాంగపు ఆత్మహత్యల నివారణకు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులే ప్రామాణికంగా ఉన్నాయన్నారు.

16న జరిగే బంద్,సమ్మె జయప్రదం చేయండి

ఏలూరు,మేజర్‌న్యూస్ :ఈనెల 16వ, తేదీన కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంధును జయప్రదం చేయాలని కోరుతూ ఏలూరు ఐఎఫ్‌టియు నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు వైఎంహెచ్ఎ హాల్ వద్ద నుండి ప్రదర్శనగా మెయిన్ బజార్ చందన బ్రదర్స్, బిర్లా భవన్ సెంటర్ మీదుగా ఎన్ఎస్ మార్కెట్ వద్దకు చేరుకొని తదనంతరం మీటింగ్ ఏర్పాటు జరిగినది.ఈ మీటింగ్ని ఉద్దేశించి ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు,మాట్లాడుతూ కేంద్ర లో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ రైతాంగ,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టియు నగర సహాయ కార్యదర్శి మగం అప్పారావు, ఉపాధ్యక్షులు గడసాల రాంబాబు, దూళ్ల వీరి నాయుడు,పిడిఎస్‌యు టౌన్ ప్రెసిడెంట్ ఎం.క్రాంతి,నాయకులు సందకం అప్పారావు,రంగాల నూకరాజు, పి.భూపతి, పి.సూరిబాబు,అన్నవరం, ఈశ్వరరావు,కృష్ణ, లింగమల్లి శ్రీనివాసరావు, కోరాడ అప్పారావు,పొట్లూరి అప్పలనాయుడు,కొసిరెడ్డి సన్యాసిరావు,బట్టల వాసు,మామిడి శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వితరణ

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం పట్టణంలో డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వితరణతో రోటరీ ద్వారా విద్యార్థినికి విద్యాప్రోత్సాహకం అందచేశారు. ప్రముఖ వైద్యులు,సుశీలా హాస్పిటల్ అధినేత డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత వితరణతో రాజమండ్రిలోని ప్రముఖ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఆర్. సుచిత్రకు కళాశాల ఫీజ్ నిమిత్తం రూ.30 వేలు శనివారం దాకారపు కృష్ణ వ్యక్తిగత కార్యాలయంలో కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ నిర్వహణలో రోటరీ చేపట్టిన సేవా కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ దాకారపు కృష్ణ, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు చేతుల మీదుగా అందించినట్టు రోటరీ అధ్యక్షులు రొంగల దేవీప్రసాద్ తెలిపారు. దాకారపు కృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత వితరణగా సుచిత్ర విద్యకు ఆటంకం కలుగకుండా 21-22 సంవత్సరం నుండి వరుసగా ఫీజ్ ను అందిస్తూ నేటితో 3వ సంవత్సరం చేయూత నివ్వడం ఆదర్శమని అన్నారు.

లోకేష్ శంఖూరావాన్ని విజయవంతం చేయాలి

– ఏలూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గన్ని

భీమడోలు,మేజర్‌న్యూస్ :జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అని ఏలూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు,కార్యకర్తలకు తెలియజేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం